ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

జాతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ.26.01.2025 సమయం. 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. న్యూఢిల్లీలో ఈరోజు కర్తవ్య పథ్ వద్ద జరిగే 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలకు రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము అధ్యక్షత వహిస్తారు.
2. 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా 93 మంది సాయుధ దళాలు, కేంద్ర సాయుధ పోలీసు బలగాలకూ గ్యాలంట్రీ అవార్డులను రాష్ట్రపతి ఆమోదించారు. వీరిలో 11 మందికి మరణానంతరం ఈ పురస్కారాలను ప్రకటించారు. వివిధ రంగాలలో విశేష కృషి చేసిన 139 మందికి ప్రభుత్వం ఈ ఏటి పద్మ అవార్డులను ప్రకటించింది.
3. 75 ఏళ్ల ఉజ్వల ప్రయాణంలో భారత్ మరింత బలపడి , సుసంపన్నమైందని లోక్ సభ స్పీకర్ ఓం బిర్లా తమ సందేశంలో పేర్కొన్నారు.
4. చెన్నైలోని MA చిదంబరం స్టేడియంలో నిన్న రాత్రి జరిగిన రెండవ T20 పురుషుల క్రికెట్ మ్యాచ్ లో భారత్, ఇంగ్లాండ్ పై రెండు వికెట్ల తేడాతో విజయం సాధించింది.

**REPUBLIC DAY PARADE**

న్యూఢిల్లీలో ఈరోజు కర్తవ్య పథ్ వద్ద జరిగే 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలకు రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము అధ్యక్షత వహిస్తారు. ఈరోజు జరిగే గణతంత్ర దినోత్సవ కవాతు భారతదేశ సంస్కృతిక వైవిధ్యం, సైనిక శక్తి, రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా జరిగే ప్రత్యేక కార్యక్రమాల మేళవింపు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జాతీయ యుద్ధ స్మారక చిహ్నం వద్ద పుష్పగుచ్చం ఉంచడంతో గణతంత్ర దినోత్సవ కవాతు ప్రారంభమవుతుంది. రాష్ట్రపతి ద్రౌపది మూర్ము కర్తవ్య పత్ చేరుకుని సైనిక బలగాలు పారా మిలిటరీ బలగాలు, సహాయక దళాలు, **NCC, NSS** నిర్వహించే సైనిక కవాతులో గౌరవ

వందనాన్ని స్వీకరిస్తారు. ఈ కవాతుకు ఇండోనేషియా అధ్యక్షుడు ప్రబోవో సుబియాంటో ముఖ్య అతిథిగా హాజరవుతారు.

**NSD**

**PRESIDENT GALLANTRY**

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా 11 మంది కి మరణానంతరంతో సహా 93 మంది సాయుధ దళాలు , కేంద్ర సాయుధ పోలీసు బలగాలకు గ్యాలంట్రీ అవార్డులను ఆమోదించారు. మేజర్ మంజిత్ , నాయక్ దిల్వార్ ఖాన్ (మరణానంతరం) లకు కీర్తి చక్ర ప్రకటించారు. కీర్తి చక్ర అవార్డు - పరాక్రమం, సాహసం చూపినందుకు ప్రదానం చేస్తారు. వీటితో పాటు రక్షణ సిబ్బందికి 305 గౌరవ మెడల్స్ ను రాష్ట్రపతి ఆమోదించారు. వీటిలో 30 పరమ్ విశిష్ట సేవా పతకాలు, ఐదు ఉత్తమ్ యుద్ధ సేవా పతకాలు, 57 అతి విశిష్ట సేవా పతకాలు , 10 యుద్ధ సేవా పతకాలు , ఒక సేనా పతకం, విధి నిర్వహణలో విధేయతకు 43 సేన పతకాలు , విధి పట్ల విధేయతకు ఎనిమిది నావో సేన పతకాలు ఉన్నాయి. 15 వాయు సేన పతకాలు , 132 విశిష్ట సేవా పతకాలు , 4 బార్ విశిష్ట్ సేవా పతకాలు ఉన్నాయి.

**NSD**

**PADMA AWARDS**

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము 2025 సంవత్సరానికి 139 పద్మ అవార్డులను ప్రదానం చేసేందుకు ఆమోదం తెలిపారు . ఏడు పద్మ విభూషణ్, 19 పద్మభూషణ్ , 113 పద్మశ్రీ అవార్డులు ఈ జాబితాలో ఉన్నాయి. అవార్డు గ్రహీతలలో 23 మంది మహిళలు , విదేశీయులు/NRI/PIO/OCI వర్గం నుండి 10 మంది , 13 మందికి మరణానంతరం ఈ అవార్డులు ప్రకటించారు. భారతీయ రచయిత ఎమ్‌టి వాసుదేవన్ నాయర్ , సుజుకి మోటార్ కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ ఒసాము సుజుకీ , గాయని శారదా సిన్హాలకు మరణానంతరం పద్మవిభూషణ్ లభించింది. గాయకుడు పంకజ్ ఉధాస్ , ఆర్థికవేత్త బిబేక్ దేబ్రాయ్‌లకు మరణానంతరం పద్మభూషణ్ లభించింది. హాకీ ప్లేయర్ పీఆర్ శ్రీజేష్‌కు కూడా పద్మభూషణ్

అవార్డు లభించింది. క్రికెటర్ అశ్విన్ , ఫుట్‌బాల్ ప్లేయర్ ఐఎం విజయన్‌లకు పద్మశ్రీ అవార్డు లభించింది.

**NSD**

**PM - PREZ SPEECH**

గణతంత్ర దినోత్సవానికి ముందు దేశ ప్రజలను ఉద్దేశించి స్ఫూర్తిదాయకంగా ప్రసంగించినందుకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము కు - ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రపతి అనేక అంశాలను ప్రస్తావించారని, రాజ్యాంగం గొప్పతనాన్ని , దేశ ప్రగతికి కృషి చేయాల్సిన అవసరాన్ని పునరుద్ఘాటించారని మోదీ సామాజిక మాధ్యమ పోస్ట్‌లో తెలిపారు.

**NSD**

**SPEAKER - R DAY**

76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. 75 ఏళ్ల ఉజ్వల ప్రయాణంలో భారతదేశం మరింత బలపడి , సంపన్నమైందని ఓం బిర్లా తమ సందేశంలో పేర్కొన్నారు. దేశం వ్యవసాయం నుంచి క్రీడల వరకు , భూమి నుంచి అంతరిక్షం వరకు ఎన్నో విజయాలు సాధించిందని అన్నారు. దేశంలోని ప్రతి పౌరుడు ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగస్వాము ల అయ్యేందుకు ప్రతిజ్ఞ బూనాలని అన్నారు. దేశా నికి స్వాతంత్ర్యం సాధించడంలో , రాజ్యాంగ నిర్మాణంలో తమవంతు పాత్ర పోషించిన మహనీయులను ఈ సందర్భంగా బిర్లా గుర్తు చేసుకున్నారు.

**NSD**

## PREZ R DAY ADDRESS

పార్లమెంటులో ప్రవేశపెట్టిన , ఒక దేశం , ఒక ఎన్నిక కు సంబంధించిన బిల్లు సుపరిపాలన విధానాలను పునర్ నిర్వచిస్తుందని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. ఈరోజు జరిగే గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని దేశ ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. ఒక దేశం - ఒక ఎన్నిక అనేది పాలనలో సుస్థిరతను ప్రోత్సహిస్తుందని , ఆర్థిక భారాన్ని తగ్గిస్తుందని

అన్నారు. భారత శిక్షాస్మృతి, నేర విచారణ స్మృతి, భారతీయ సాక్ష్యా చట్టం స్థానంలో భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక సురక్ష సంహిత, భారతీయ సాక్ష్యా అధినీయం తీసుకురావడానికి జరిగిన ప్రయత్నం ఈ కోవలోకే వస్తుందని రాష్ట్రపతి పేర్కొన్నారు. గణతంత్ర దినోత్సవం పౌరులందరికీ ఆనందం , గర్వకారణమూ అని రాష్ట్రపతి అన్నారు. గత 75 ఏళ్లలో భారత్ ఇతర దేశాలతో సఖ్యతలో తన సముచిత స్థానాన్ని తిరిగి పొందేందుకు అడుగులు వేస్తోందని పునరుద్ఘాటించారు. న్యాయం , స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం ఎల్లప్పుడూ భారతదేశ నాగరికత వారసత్వంలో భాగమని రాష్ట్రపతి నొక్కి చెప్పారు.

**NSD**

**PREZ – SUBIANTO**

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము నిన్న రాష్ట్రపతి భవన్‌లో ఇండోనేషియా అధ్యక్షుడు ప్రబోవో సుబియాంటోకు స్వాగతం పలికారు. ఆయన గౌరవార్థం రాష్ట్రపతి విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముర్ము... భారత్, ఇండోనేషియా ల మధ్య నాగరికత సంబంధాలు వేల సంవత్సరాల నాటివని అన్నారు. సమగ్రత , చట్ట నియమాల విలువలు రెండు దేశాలకు ఒకే విధంగా ఉన్నాయని , ఈ భాగస్వామ్య విలువలు మన సమకాలీన సంబంధాలకు దిశానిర్దేశం చేశాయని అన్నారు. గణతంత్ర దినోత్సవం వేడుకలకు ముఖ్య అతిథిగా రావాల్సిందిగా తమ ఆహ్వానాన్ని అంగీకరించినందుకు సుబియాంటోకు రాష్ట్రపతి కృతజ్ఞతలు తెలిపారు.

**NSD**

**CRICKET**

చెన్నైలోని MA చిదంబరం స్టేడియంలో నిన్న రాత్రి జరిగిన రెండవ T20 పురుషుల క్రికెట్ మ్యాచ్ లో భారత్, ఇంగ్లాండ్ పై రెండు వికెట్ల తేడాతో విజయం సాధించింది. 166 పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో , భారత్ 19.2 ఓవర్లలో ఎనిమిది వికెట్లు కోల్పోయి విజయం సాధించింది. భారత్ తరఫున తిలక్ వర్మ 55 బంతుల్లో 72 పరుగులు చే సి జట్టు విజయంలో కీలకపాత్ర పోషించారు. వాషింగ్టన్ సుందర్ 19 బంతుల్లో 26 పరుగులు చేశారు. తిలక్ వర్మను ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా ప్రకటించా రు. ముందుగా బ్యాటింగ్‌కు దిగిన ఇంగ్లాండ్ నిర్ణీత 20

ఓవర్లలో 9 వికెట్లకు 165 పరుగులు చేసింది. కెప్టెన్ జోస్ బట్లర్ 45 పరుగులతో అత్యధిక స్కోరర్‌గా నిలిచా రు. భారత్ తరఫున అక్షర్ పటేల్ , వరుణ్ చక్రవర్తి చెరో రెండు వికెట్లు పడగొట్టారు. ఇంగ్లాండ్ తరఫున బ్రైడాన్ కార్సే మూడు వికెట్లు పడగొట్టారు. ఈ విజయంతో, భారత్ ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో 2-0తో ఆధిక్యంలో ఉంది. మూడో T20 మ్యాచ్ ఈనెల 28న గుజరాత్‌లోని రాజ్‌కోట్‌లో జరుగుతుంది.

**NSD**
**SCHEMES**

నాలుగు ముఖ్యమైన సంక్షేమ పథకాలను ఈరోజు గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రారంభిస్తున్నట్లు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. రైతు సహాయ పథకం రైతు భరోసాను, భూమిలేని వ్యవసాయ కూలీలకు సహాయం అందించే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, అర్హులకు ఇళ్లు కట్టించే ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డుల పథకాలను అమలు చేయనున్నారు.

**DESK**

**SHUKLA MP-I 26.01.2025**
**REPUBLIC DAY PARADE**

The Nation celebrates the 76th Republic Day today. President Droupadi Murmu will lead the Nation in celebrating the Republic Day from Kartavya Path in New Delhi. The Republic Day parade will start at 10:30 AM and run for a duration of around 90 minutes. Our Correspondent has filed this report:

***The Republic Day Parade at Kartavyapath will be a unique blend of India's cultural diversity and military prowess, with special focus on 75 years of enactment of the constitution and Jan Bhagidari. The Republic Day Parade will start with Prime Minister Narendra Modi laying a wreath at the National War Memorial. President Droupadi Murmu will arrive at Kartavya Path in a ceremonial buggy and take the salute during a ceremonial march past, which will include units from the Armed Forces, Para Military Forces, Auxiliary Civil Forces, NCC and NSS. President of Indonesia Prabowo Subianto will be the Chief Guest at the***

***parade. A 160-member marching contingent and 190-member band contingent from Indonesia will take part in the Parade. Thirty-One tableaux from various States, Union Territories, and Central Government Ministries and Departments will participate, showcasing the theme "Swarnim Bharat: Virasat aur Vikas." The event will conclude with a flypast by 47 aircrafts. To honour their contributions in nation and society building, Special guests from different walks of life are invited as Government's Special guests to witness the event. Ten thousand Special Guests in 34 categories, including the Sarpanches from villages, Handicraft and Handloom Artisans, SHG members, ASHA and Anganwadi workers, Road Construction Workers have been invited as Special Guests. ANUPAM MISHRA, AKASHVANI NEWS, DELHI.***

**CB/ANUPAM/0435**

**SHUKLA MP-I 26.01.2025**

**PRESIDENT GALLANTRY**

President Droupadi Murmu has approved Gallantry awards to 93 Armed Forces and Central Armed Police Forces personnel, including 11 posthumous, on the eve of 76th Republic Day. These include two Kirti Chakras, including one posthumous, 14 Shaurya Chakras, including three posthumous, one Bar to Sena Medal (Gallantry), 66 Sena Medals, including seven posthumous, two Nao Sena Medal (Gallantry) and eight Vayu Sena Medals (Gallantry). Kirti Chakra has been awarded to Major Manjit and Naik Dilwar Khan(posthumous). Kirti Chakra is awarded for valour, courageous action or self-sacrifice away from the field of battle. The President also approved 305 defence decorations to Armed Forces and other personnel. These include 30 Param Vishisht Seva Medals, five Uttam Yudh Seva Medals, 57 Ati Vishisht Seva Medals, 10 Yudh Seva Medals, one Bar to Sena Medals (Devotion to Duty), 43 Sena Medals (Devotion to Duty), eight Nao Sena Medals (Devotion to Duty), 15 Vayu Sena Medals (Devotion to Duty), four Bar to Vishisht Seva Medals and 132 Vishisht Seva Medals.

**CB/Suparna/0500**

**SHUKLA MP-I 26.01.2025**

**PADMA AWARDS**

President Droupadi Murmu has approved conferment of 139 Padma Awards for Year 2025. The list comprises seven Padma Vibhushan, 19 Padma Bhushan and 113 Padma Shri Awards. 23 of the awardees are women and the list also includes 10 persons from the category of Foreigners/NRI/PIO/OCI and 13 Posthumous awardees. Indian writer MT Vasudevan Nair, former chairman of Suzuki Motor Corporation, Osamu Suzuki, and singer Sharda Sinha have been awarded the Padma Vibhushan posthumously. Singer Pankaj Udhas and economist Bibek Debroy have been given the Padma Bhushan posthumously. Hockey player PR Sreejesh has also been conferred with Padma Bhushan. Cricketer R Ashwin and football player IM Vijayan have been awarded with the Padmashree. Padma Vibhushan' is awarded for exceptional and distinguished service, 'Padma Bhushan' for distinguished service of high order and 'Padma Shri' for distinguished service in any field.

CB/Suparna/0455

**SHUKLA MP-I 25.01.2025**

**PM - PREZ SPEECH**

Prime Minister Narendra Modi thanked President Droupadi Murmu for her inspiring address to the nation ahead of the Republic Day. In a social media post, he remarked that the President highlighted many subjects and emphasised the greatness of the Constitution and the need to keep working towards national progress.

CB/Suparna/0445

**SHUKLA MP-I 26.01.2025**

**PREZ - SUBIANTO**

President Droupadi Murmu received her Indonesian counterpart Prabowo Subianto at Rashtrapati Bhavan yesterday. She also hosted a banquet in his honour. Welcoming President Subianto on his first state visit to India, the President said that civilisational ties between India and Indonesia go back thousands of years. She added that values of pluralism, inclusiveness and rule of law are common to both countries and these shared values have given direction to our contemporary relations. The President thanked Mr Subianto for accepting the invitation to gracethe Republic Day celebrations as the Chief Guest.

CB/Suparna/0440

**SHUKLA MP-I 25.01.2025**

**SPEAKER - R DAY**

Lok Sabha Speaker Om Birla has greeted the nation on the occasion of 76th Republic Day. In his message, Mr Birla said that India has become stronger and more prosperous in the glorious journey of 75 years. He said the country has achieved many remarkable achievements, from agriculture to sports and from land to space. Mr Birla said that every citizen of the country should take a pledge to increase participation in the democratic process. He also remembered those great personalities who played a role in achieving independence of the country and contributed in the making of the Constitution.

**CB/Suparna/0543**

**SHUKLA MP-II 26.01.2025**

**CRICKET**

In Men's Cricket, India clinched a thrilling two-wicket win over England in the second T20 at MA Chidambaram Stadium in Chennai last night. Chasing a target of 166 runs, India clinched victory in 19.2 overs for the loss of eight wickets. For India, Tilak Varma smashed 72 runs in 55 balls to take India home. Washington Sundar scored 26 off 19 balls while other Indian batsmen failed to impress. Varma was declared player of the match for his unbeaten heroic knock. Sent into bat first, England made 165 for 9 in their allotted 20 overs. England skipper Jos Buttler was the highest scorer with 45 runs. For India, Axar Patel and Varun Chakravarthy scalped two wickets each. For England, Brydon Carse claimed three wickets.

With this victory, India now leads the five-match series 2-0. The third T20 match of the series will be held on January 28th in Rajkot, Gujarat.

**CB/NET/0525**